సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
గురువారం 4 జూలై 2024
పేజీలు : 10


## పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా చూస్తా : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 03) : రాజేం ద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. నియోజ కవర్గంలోని ప్రజలకు ఉచిత వైద్యం అందేలా చూస్తానని వివరిం చారు. నియోజ కవర్గనికి చెందిన దాసరి శ్రీనివాస్ అనే వ్యక్తి ఆరోగ్య సమస్యల సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యేను కలిసి కోరారు. ఈ సందర్భంగా దాసరి శ్రీనివాస్ కుటుంబ పరిస్థితిని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా స్పందిం చిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అండగా ఉంటా నని, సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు దాసరి శ్రీనివాస్ తెలిపారు.

# మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

- లబ్ధిదారులకు 58 చెక్కుల పంపిణీ
- కోటపల్లి పోలీస్ స్టేషన్‌కు, దారుర్ సిఐ కార్యాలయాల నిర్మాణానికి స్థలాలకు అనుమతి
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





కోటపల్లి మేజర్ న్యూస్ (జూలై 03): కోటపల్లి వ్యవసాయ మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం తాండూరు ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి అధ్యక్షతన కోటపల్లి సమీపంలోని బుగ్గాపూర్ డిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డిలు హాజరయ్యారు. కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్గా గడ్డ కింది అంజయ్య, వైస్ చైర్మన్ గా నారాయణరెడ్డి తో పాటు పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. మిగతా 3లో

## సర్వాయి పాపన్న స్ఫూర్తితో పనిచేయాలి : ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 03) : శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఎమ్యేల్యే ప్రకాశ్ గౌడ్ చేతుల మీదుగా ప్రాంబించారు. విధ్యా,సంక్షేమం,మౌళిక వసతుల అభివృద్ధి కార్పోరేషన్ 78 లక్షల నిధులతో నర్కూడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అధనపు తరగతి గదులను, ఉపాది హామీ పధకంలో బాఘంగా 15 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు, 30 లక్షల రాష్ట్ర ప్రభూత్వ నిధులతో గౌడ సోదరులకు బీసీ కమ్యూనిటీ భవనం,సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్ విగ్రహాన్ని ఎమ్యేల్యే ప్రకాశ్ గౌడ్ చేతులమీదుగా ప్రారంబించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్యేల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతు... నర్కూడ గ్రామంలో విడతల వారీగా అన్ని అభివృద్ధి పనులు చేసుకుంటు వస్తున్నాం అందులో జడ్పీటీసీ తన్వీరాజు తన సొంత గ్రామమైన నేపధ్యంలో ప్రత్యేక శ్రద్ధ చూపి అధిక నిధులు కేటాయించే విధంగా తన వంతు ప్రయత్నం చేసీ నర్కూడ అభివృద్ధిలో పాలు పంచుకుందన్నారు. తెలంగాణలో నిజాం మోగులుల లాంటి వారిని ఓడించి బహుజన పాలనకు శ్రీకారం చుట్టిన మహనీయుడన్నారు. మిగతా 2లో

# డ్రైనేజీ లీకులు....జనం అవస్థలు

- కొత్త లైన్లు వేసిన ప్రయోజనం సున్నా
- మున్సిపల్ అధికారులు,సిబ్బంది నిర్లక్ష్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 03):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో డ్రైనేజీ లీకులతో జనం అవస్థలు పడుతున్నారు. కొత్త లైన్లు వేసిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన చెందుతున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి జల్ పల్లి గ్రామం,శ్రీరామ కాలనీ ప్రధాన రహదారిలో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ లీకేజీ కారణంతో అక్కడి ప్రజలు అవస్థలు పడుతున్న స్థానిక నాయకులు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో అటు ప్రయాణికులు వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. మిగతా 2లో



# మత్తు పదార్థాల నిర్మూలనకై సమిష్టిగా కృషి చేయాలి

- గంజాయి పండించే వారికి ప్రభుత్వ పథకాలు వర్తించవు
- అన్ని శాఖల సమిష్టి కృషితోనే మత్తు పదార్థాల నిర్మూలనకు సాధ్యం
- జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ సుధీర్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్ (జులై 03): మత్తు పదార్థాల నిర్మూలనకై సమిష్టిగా కృషి చేయాలనీ, గంజాయి పండించే వారికి ప్రభుత్వ పథకాలు వర్తించవని , అన్ని శాఖల సమిష్టి కృషితోనే మత్తు పదార్థాలను జిల్లాలో సమూలంగా నిర్మూలించాలని జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ సుదీర్ కుమార్ అన్నారు. బుధవారము వి సి కాన్ఫరెన్సు హాలు నందు ఎక్సైజ్, విద్యాశాఖ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, రెవెన్యూ, అగ్రికల్చరల్, పోలీస్, వివిధ శాఖల అధికారులతో మత్తు పదార్థాల నివారణ, పండించడం, రవాణా పై తీసుకోవలసిన నిర్ణయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో పూర్తిగా మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగుతూ వెళ్లాలని, జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థల నందు ఆంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థులలో మిగతా 3లో

# డ్రైనేజీ లీకులు....జనం అవస్థలు



**మొదటిపేజీ తరువాయి...** డ్రైనేజీ సమస్యలతో అక్కడ నివసించే ప్రజలు డెంగ్యూ, మలేరియా లాంటి అనారోగ్యాల బారిన పడుతున్నారు. శ్రీరామ కాలనీ ప్రధాన రహదారి కావడం మురిగు నీరు రోడ్లపై పారడం ఉదయం వేళ స్కూల్ కు వెళ్లే విద్యార్థులకు వాహనదారులకు నరకం కనిపిస్తుంది అంటున్నారు.గత కొన్ని నెలల క్రితం నూతన పైపులైను వేసిన ప్రయోజనం లేకుండా పోయిందంటున్నారు. సిబ్బందితో పనులు చేయించవలసిన అధికారులు పట్టించుకోకపోవడం,దానికి తోడు సిబ్బంది నిర్లక్ష్యం కాలనీ ప్రజలను పట్టి పీడిస్తుంది.జల్ పల్లి మున్సిపాలిటీలో ఎటు చూసినా మురికి కాలువలు, గుంతల రోడ్లు దర్శనమిస్తున్నాయంటున్నారు అక్కడి ప్రజలు.ఇంత జరుగుతున్న మున్సిపల్ కమిషనర్ మాత్రం తమకేమీ తెలియనట్టు మేము చెబుతున్నాము సిబ్బంది చేస్తున్నారు అనటమే గమనార్హం.కానీ సిబ్బంది మాత్రం అధికారుల మాటలను లెక్కచేయకుండా తమకు నచ్చిన చోటే పని చేయడం నిర్లక్ష్యానికి పరాకాష్టకంగా మారింది. దానికి నిదర్శనంగా రోడ్లు,డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారుతున్నాయంటున్నారు స్థానిక ప్రజలు. మున్సిపల్ అధికారులు కాలనీలో పర్యటించి అక్కడున్న సమస్యలు తెలుసుకొని డ్రైనేజీ,రోడ్లు వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతున్నారు జల్ పల్లి,శ్రీరామ కాలనీ ప్రజలు.

# ఎం.పి మల్లురవికి ఏఎమ్‌సి మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నేత సత్కారం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 03): నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులుగా గెలుపొంది పదవీ ప్రమాణస్వీకారోత్సవ అనంతరం తొలిసారిగా హైద్రాబాద్‌కు విచ్చేసిన డాక్టర్ మల్లు రవికి బుధవారం ఘనంగా స్వాగతం పలికినట్లు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వస్పుల జంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి మల్లు రవిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అంద జేసి స్వాగతం పలికినట్లు తెలిపారు. మల్లురవిని సత్కరించినవారిలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఉన్నట్లు వస్పుల జంగయ్య తెలిపారు.

# గుర్తుతెలియని యువకుడి మృతి



శంకరపల్లి మేజర్ న్యూస్( జులై 3) గుర్తుతెలియని యువకుడు(27) మృతి చెందిన సంఘటన మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్జాగూడ అనుబంధ గ్రామమైన మియా ఖాన్ గడ్డ చౌరస్తా సమీపంలో గుర్తుతెలియని యువకుడు చనిపోయి ఉండగా, బుధవారం ఉదయం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని పరిశీలించి, మృతుడు శరీరంపై ఎలాంటి గాయాలు లేవని, మృతి చెందిన వ్యక్తి భిక్షాటన చేసుకునే వ్యక్తి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మృతుడు తినడానికి సరిగా ఆహారం లేకనే చనిపోయి ఉంటాడని పోలీసులు అనుమానం వ్యక్తపరచారు. మృతి చెందిన శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం చెవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరబాబు తెలిపారు.

# సర్వాయి పాపన్న స్పూర్తితో పనిచేయాలి : ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్







**మొదటిపేజీ తరువాయి...** పాపన్న బహుజన అభివృద్ధి కోసం పోరాడిన మహనీయుడు. ఆయనకు సరియైన గుర్తింపు రాలేదన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న స్పూర్తితో అందరు ఆదర్శంగా పనిచేయాలన్నారు. గౌడ సోదరుల ఐక్యత వల్ల ఇలాంటి పనులు ఎన్నో సాధ్యమౌతాయన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, జడ్పీటీసీ తన్వీరాజు, ఎంపీటీసీ గౌతమిఅశోక్, పీఏసీఎస్ చైర్మన్ సతీశ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి,దూడల వెంకటేశ్ గౌడ్, నీరటి రాజు, ఆగేకర్ శివాజీ, శ్రీనివాస్, బిక్షపతి గౌడ్, తదితర గౌడ సంఘం నాయకులు, నర్కూడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జి.పిల పెండింగ్ బిల్లుల విడుదలకై అసెంబ్లీలో చర్చించాలని కెటిఆర్‌కు వినతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 03): రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతిలకు రావాల్సిన పెండింగ్ బిల్లుల విడుదల, పారిశుధ్య కార్మికుల వేతనాల మంజూరుపై అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరుతూ మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు సర్పంచ్‌ల ఫోరమ్ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేసినట్లు కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి నెలలు గడుస్తున్నా నేటికి వారికి రావాల్సిన బకాయి బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయడం లేదని,అదే విధంగా గ్రామాలలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లోపంతో పారిశుధ్యం పడకేసినప్పటికి పట్టించుకునే నాధుడే కరువయ్యాడని, రాష్ట్ర ప్రభుత్వం ఏడు నెలల్లో నయా పైసా కూడా పల్లెలు, పట్టణాలకు విడుదల చేయలేదని వారు మాజీ మంత్రికి వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పెండింగ్ బిల్లుల విషయమై ఇటీవల రాష్ట్ర గవర్నర్‌ను కలిసి మొరపెట్టుకున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి చలనం లేదని, అంతేగాకుండ పారిశుధ్య కార్మికులకు 7 నెలల నుండి జీతాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులు, పారిశుద్ధ్య కార్మికులకు రావాల్సిన బకాయి వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం విడుదల చేసేలా అసెంబ్లీలో గళమెత్తాలని కేటీఆర్‌ను కోరినట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. కెటిఆర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినవారిలో సర్పంచ్‌ల ఫోరమ్ నేతలైన మాడ్గుల మండలం నాగిల్ల తాజా మాజీ సర్పంచ్ బొజ్జ రామేశ్వర్‌రెడ్డి, చంద్రాయన్‌పల్లి తాజా మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, నేతలు ప్రకాష్ తదితరులున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు.

# కొత్తబ్రాహ్మణపల్లిలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యేచే భూమిపూజ

– వివరాలు వెల్లడించిన మండల కో–ఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 03): మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిచే వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమం ఉంటుందని మండల కో–ఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి తెలిపారు. ఉదయం 10–30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎంపిటిసిలు, సింగిల్‌విండో డైరెక్టర్లు,కాంగ్రెస్ తాజా మాజీ సర్పంచ్‌లు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని జోజిరెడ్డి కోరారు. ఈమేరకు అభివృద్ధి పనులకు భూమపూజ కార్యక్రమ వివరాలను ఆయన బుధవారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వెల్లడించారు.

# దళిత విద్యార్థిని కొట్టిన వ్యక్తిని కోర్టు నందు హాజరు పరిచిన పోలీసులు



షాబాద్ మేజర్ న్యూస్ (జూలై 03) : గత నెల 22వ తేదీ నాడు షాబాద్ మండలం కేసారం గ్రామానికి చెందిన దళిత విద్యార్థి యాదగిరిని. తన ఇంట్లో ఉన్న దానిమ్మకాయలు తెంపాడు.అనే నెపంతో అదే గ్రామానికి చెందిన ఆశమొల్ల మధుసూదన్ రెడ్డి యాదగిరిని తాళ్లతో కాళు చేతులు కట్టేసి కొట్టడం జరిగింది. ఇట్టి విషయమై అన్ని కుల సంఘాలు యాదగిరి కి మద్దతుగా నిలిచాయి. అట్టి కేసులో పోలీసులు విచారణ చేపట్టి నేరస్తుని బుధవారం రోజున అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం న్యాయస్థానం ముందు హాజరు పరచడం జరిగింది.

# కొత్తూర్ ఎంపిపిని సత్కరించిన నందిగామ పాత్రికేయులు



నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 03): కొత్తూర్ మండల పరిషత్ అధ్యక్షులు పిన్నింటి మధుసూధన్‌రెడ్డిని బుధవారం నందిగామ మండల పాత్రికేయుల బృందం ఘనంగా సత్కరించింది. ఈనెల 4తో ఎంపిపితో పాటు పాలకవర్గ 5యేండ్ల పదవీకాలం పూర్తవుతున్న నేపథ్యంలో వారు ఎంపిపి మధుసూధన్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల పాత్రికేయుల బృందం దార యాదయ్య, కర్ణప్ప, బాలు, ఎర్ర రవిగౌడ్, కావలి ప్రభాకర్, శ్రీహరి గౌడ్, సందీప్, రమేష్ కన్నా, చందు, సంతోష్ కుమార్, వెంకటేష్ గౌడ్, శివగౌడ్, యాదగిరి, అర్జున్, చంద్రం, రమేష్, అగ్గి సూరిగౌడ్, ఆనంద్‌గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 03) : మండల పరిదిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన శావుక అనసూయ వృధ్యాప్తంతో మృతి చెందిది. అనసూయ మృతి విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల శ్రీనివాస్ యాదవ్ బాదిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మృతురాలి దహన సంస్కారాలకు తన వంతు సహకారంగా 3వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు యాదయ్య, శ్రీరామ్, పరంధాములు, రవి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకై సమిష్టిగా కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్‌కుమార్

**మొదటిపేజీ తరువాయి...**

మత్తు పదార్థాల నివారణ, పండించడం, రవాణా పై తీసుకోవలసిన నిర్ణయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో పూర్తిగా మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగుతూ వెళ్లాలని, జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల నందు ఆంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థులలో మత్తు పదార్థాలపై, వాటి వల్ల కలుగు అనర్థాలపై అవగాహనను కల్పించాలని, ప్రతి ఆంటీ డ్రగ్ కమిటీల నందు పోలీసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఐదుగురికి తక్కువ కాకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. గంజాయి నిర్మూలనకై ప్రత్యేకంగా ర్యాలీలు, వ్యాసరచన పోటీలు, డాన్స్ పోటీలు నిర్వహిస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల హాస్టల్లో నందు ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తూ తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. జిల్లా అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,. గంజాయి వినియోగదారులకు కౌన్సిలింగ్ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సమాజంలో మరియు విద్యా సంస్థల నందు, మత్తు పదార్థాలపై ఎటువంటి సమాచారం ఉన్న పోలీసు అధికారులకు సూచించాలని తెలిపారు. గ్రామాలను గంజాయి విక్రయదారుల ఆశలో పడి రైతులు గంజాయిని పండించినట్లయితే ప్రభుత్వ పరంగా వచ్చే లబ్ధి చేకూరదని, కేసులు నమోదు చేయబడతాయని అన్నారు. ముఖ్యంగా రైలు, రోడ్డు మార్గాలలో గంజాయి విక్రయదారులు ప్రయాణిస్తున్నట్లు, వికారాబాద్ జిల్లా లో గంజాయిని తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు, వాటిని అడ్డుకు కునేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహిస్తూ అడ్డుకుంటుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి రైతులకు చైతన్య పరిచడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి కార్యక్రమాలపై, వారి దినసరి చర్యల పై పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. సమావేశం లో జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిప్యూటి డి ఏం అండ్ ఎచ్ ఓ జీవ రాజ్, అబ్కారి శాఖ సుపరింటెన్డేంట్ శ్రీనివాష్ రెడ్డి , సి ఐ వెంకటేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం



**మొదటిపేజీ తరువాయి...**

వచ్చే ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని సిద్ధం చేసిందన్నారు. ప్రజా సంక్షేమం కోసం పోరాడుతున్న కాంగ్రెస్కు ప్రజలు అధికారంలోకి తెచ్చుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రిజర్వేషన్ల కారణంగా సామాన్య నిరుపేద దళితులకు పాలించే అవకాశం దక్కుతుందన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతిగా వ్యవహరిస్తూ రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో ఏ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని రాష్ట్రంలో రైతులు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రభుత్వం భరోసా ఇస్తుందన్నారు.

**లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ..**

. పేదింటి ఆడపడుచుల కుటుంబాల్లో కళ్యాణకాంతులు ఇంకెందుకు ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అందులో భాగంగానే కోటపల్లి సమీపంలోని డిఎంఆర్ ఫంక్షన్ హాల్ బుగ్గపూర్ లో కోటపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 58 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం కోటపల్లి పోలీస్ స్టేషన్ కు , ధరూరు సిఐ కార్యాలయాల నిర్మాణానికి స్థలాలను కేటాయించేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.



# మండల అభివృద్ధికి సహకరించారు

● ప్రజల మధ్య ఉండండి ప్రజా సమస్యలపై స్పందించండి ● మళ్ళీ ఇలాంటి అవకాశాలు మీకు రావాలి ● చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ● పదవీ విరమణ పొందిన జడ్పీటీసీ,ఎంపిటిసిలను సత్కరించిన ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య.

నవాబుపేట్,మేజర్‌న్యూస్( జూలై 03):మండల అభివృద్ధికి సహకరించారు,అదే విధంగా ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు.బుధవారం మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కాలే భవాని అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండల పరిషత్ అధ్యక్షులు మండల పరిషత్ సభ్యులు మండల అభివృద్ధికి ఎంతో సహకరించారని, ఇకమీదట కూడా ప్రజల మధ్యలో ఉండండి ప్రజా సమస్యలకు కోసం స్పందించండి అని అన్నారు. నేటితో ఎంపిటిసిల పదవీకాలం పూర్తి అవ్వడంతో సభ్యులను ఎమ్మెల్యే కాలే యాదయ్య శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కొత్తగా



ఎంపిటిసిలు,జడ్పీటీసీని సత్కరిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య.

మండలానికి ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన అనురాధను సభ్యుల అందరికీ పరిచయం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది గత ఐదు సంవత్సరాలుగా లో ప్రతి మూడు నెలలకు ఒకసారి చర్చించడమే కానీ ఎలాంటి పురోగతి లేదని ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు దయాకర్ రెడ్డి మండిపడ్డారు. నేడు జరిగిన సమావేశానికి విద్యుత్ శాఖ నుంచి ఎలాంటి అధికారులు పోవడాన్ని విడ్డూరం అన్నారు. ఇప్పుడైనా వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు అధికంగా ఉంటాయి అధికారులు సిబ్బంది అది అందుబాటులో ఉండి పరిష్కరించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఆరోగ్య ష పై చర్చలో భాగంగా ఇద్దరి రోహిత్ సభ్యులు వర్షాకాలం కు కాలం కావున ప్రజలకు ఆరోగ్యంపై ప్రధాన సదస్సులు ప్రతి శుక్రవారం డ్రై డేగా నిర్వహిస్తున్న సందర్భంలో అవగాహన కల్పించాలన్నారు ప్రస్తుత కాలంలో డెంగ్యూ లాంటి మలేరియా లాంటి వ్యాధులకు కారణం ఇతను దోమలను నివారించడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యదర్శులతో కలిసి దించి గ్రామాలలో టామ్ టామ్ చాటింగ్ చేయడం వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి, ఇక్బాల్,తదితరులు పాల్గొన్నారు.

# పదవులు శాశ్వతం కాదు ప్రజల ప్రేమాభిమానాలే శాశ్వతం-ఎంపీపీ వైయస్సార్

● చేసిన మంచి పనులు అభివృద్ధి శాశ్వతం ● నేను కొవ్వొత్తులాంటోన్ని కరిగే కొద్ది వెలుగునిస్తా ● పదవులు లేకున్నా ప్రజాసవలోనే ఉంటా ● ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవడమే గొప్ప అవకాశం ● పారిశుద్ధ కార్మికులకు బట్టలు అందజేత



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్,03):మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తిచేసుకుని ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమం రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు,ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఈ కార్యక్రమానికి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి విచ్చేసి ఎంపీటీసీలను శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. అనంతరం ఐదు సంవత్సరాలు ఎనలేని సేవలందించిన గ్రామ సర్పంచులకు పారిశుద్ధ కార్మికులకు గౌరవ సన్మానం సభ ఏర్పాటు చేసి వారిని ఘనంగా సన్మానించుకొని కొత్త బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదని,అవి లేకున్నా ప్రజాసేవలో ఉండాలని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవడమే గొప్ప విషయమని అన్నారు తాను కొవ్వొత్తి లాంటోడని కరిగే కొద్ది వెలుగునిస్తానని పదవులు లేకున్నా ప్రజాసవలోనే ఉంటా తెలియజేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను పకడ్బందీగా అమలు పరుస్తుంది

● తాండూరు ప్రాంతం అభివృద్దే తమ లక్ష్యం

● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



అంగన్వాడీ భవనంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (జులై 03): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు పరుస్తుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు ప్రాంతం అభివృద్దే తమ లక్ష్యం అని అందుకు అనుగుణంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని 20వ వార్డులో బుధవారం నాడు అంగన్వాడీ భవనం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని సాధించడంలో ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలని ఆయన వెల్లడించారు. తాండూరు మున్సిపాల్టీ అభివృద్ధి కోసం అధిక నిధులు వెచ్చిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న,కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి,కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్,నీరజ సంగీత ఠాకూర్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నేతలు అబ్దుల్ రావూఫ్,సంతోష్ గౌడ్,అబీబ్ లాలా,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జులై 3): బొంరాస్‌పేట్ మండలంలో పలు అభివృద్ధి పనులకు గురువారం కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి శంకుస్థాపనలు చేయనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు జి.నర్సిములుగౌడ్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మహంతీపూర్ గ్రామానికి రూ.23 కోట్లతో రోడ్డు, బ్రిడ్జి, జానకంపల్లి నుంచి దేవనూర్ వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పార్టీలకు అతీతంగా మండల అభివృద్ధికి కృషి చేశాం

▶▶ ఐదేండ్లలో ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారం మరువలేనిది సమిష్టి నిర్ణయాలతో ప్రజల మన్ననలు పొందిన పాలకవర్గం మాది
▶▶ పక్షపాత ధోరణికి చోటు లేకుండా గ్రామాల్లో సమాన ప్రగతికి బాటలు వేశాం ▶▶ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో భావోద్వేగానికి గురైన ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్ ▶▶ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించిన అధికారులు, సిబ్బంది





అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూలై-24) : పార్టీలకు అతీతంగా మండల అభివృద్ధికి కృషి చేశామని ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్ అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిషత్ పాలకవర్గం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపీడీఓ శ్రీవాణి ఆధ్వర్యంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీపీ అధ్యక్షతన కొనసాగిని ఈ సమావేశంలో పలువురు ఎంపీటీసీలు తమ అనుభవాలను పంచుకున్నారు. గ్రామాల అభివృద్ధికి అధికారుల సహకారం మరువలేనిదన్నారు. సభలో సభ్యులమంత పార్టీలను పక్కకు పెట్టి సోదరభావంతో మెలిగామన్నారు. అధికారుల సమన్వయంతో గ్రామాల్లో అభివృద్ధికి తమ వంతు బాటలు వేశామన్నారు. ఓకే కుటుంబ సభ్యులుగా ఐదు సంవత్సరాలు కలిసి మెలిసి కొనసాగి దూరమవుతున్నందుకు బాదగా ఉందని ఎంపీటీసీలు భావోద్వేగానికి గురైయ్యారు. పదవుల్లో ఉన్న లేకున్న ఎప్పటికి ప్రజల్లో ఉంటూ ప్రజా సేవా చేస్తామని తెలిపారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారంలో ఎంపీపీ చూపిన చొరవ, సహకారం మరువలేనిదన్నారు. తమ పదవికాలంలో సహకరించిన అధికారులకు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్ మాట్లాడుతూ ఐదేండ్లలో ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారం మరువలేనిదన్నారు. సమిష్టి నిర్ణయాలతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి ప్రజల మన్ననలు పొందిన పాలకవర్గం తమదన్నారు. పక్షపాత ధోరణికి చోటు లేకుండా గ్రామాల అభివృద్ధికి సమానంగా నిధులు కెటాయిస్తూ ప్రగతికి బాటలు వేశామన్నారు. ఐదేండ్ల పదవి కాలంలో తనపై ఎలాంటి మచ్చలేకుండా పూర్తి చేసినందుకు తనకు ఎంతగానో గర్వంగా ఉందన్నారు. మండల అభివృద్ధిలో ఎంపీటీసీల సహకారం, అధికారుల తోడ్పాటు ఎన్నటికి మరువలేనిదన్నారు. ఎంపీపీ ఎన్నిక సందర్భంగా తనకు ఎదురైన అనుభవాలు, వెన్ను తట్టి అండగా నిలిచి ప్రోత్సహించిన ఎంపీటీసీల మేలు ఎప్పటికి మరువలేనిదని ఎంపీపీ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టడంతో పలువురు ఎంపీ టీసీల కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఐదు సంవత్సరాల పదవి కాలం లో ఏ ఒక్కరి పై కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదని, అధికారుల పై ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకోకుండా విచారించేకే నిబంధనల ప్రకారం పని చేయాలని సూచించామన్నారు. ఏనాడు కూడ పరుషా పదజాలంలో అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించలేదన్నారు. తనకు సహకరించిన అధికారులకు, ఎంపీటీసీలకు, సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు. అనంతరం పాలకర్గాన్ని అధికారులు, సిబ్బంది సంయుక్తంగా పూల మాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీఓ వినోద, ఎంపీటీసీలు కేశెట్టి వెంకటేశ్, భీమగోని భాస్కర్ గౌడ్, మేడిపల్లి బాలమ్మ, సీక సాయికుమార్ గౌడ్, గార్య బాల లింగస్వామి, అనితమహేందర్, లావణ్యయాదగిరి, కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ గౌస్‌పాషా, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మండలంలోని అన్ని గ్రామాలను సమవృద్ధి చేశాం

● జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ● అభివృద్దిలో భాగస్వామ్యులైన మండల పాలక వర్గం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 03): రాజకీయాలకతీంగా మండంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేశామని, అభివృద్ధిలో సర్పంచ్‌లు, ఎంపీపీ, పాలక వర్గం భాగసామ్యులైనారని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. జడ్పీటీసీగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని జిల్లా పరిషత్ కార్యాలయలంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జడ్పీటీసీకి ఘనంగా జన్మానించి వోడ్కోలు తెలిపారు. ఈసందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ...గత ఐదు సంవత్సరాలు జిల్లాలోని జడ్పీటీసీలు అభివృద్ధి, సంక్షేమ పథకాలలో భాగస్వామ్యులు కావడం జరిగిందన్నారు. కందుకూరు మండలంలోని గ్రామాలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమన్వయంలో పని చేశామన్నారు. గత ప్రభుత్వంలో మన ఊరు-మన బడి పథకంలో భాగంగా మండలంలోని పాఠశాలలను ఆధునీకరించమన్నారు. పల్లె ప్రకృతి వనాలు, ఓపెన్ జిమ్‌లు సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, వైకుంఠదామాలు వంటి కార్యక్రమాలు తమ పదవి కాలంలో పూర్తి చేశామన్నారు. అభివృద్ధి నిరంతరం జరిగే ప్రక్రియ అని,ఎంత చేసిన ఎక్కడో కొంత మిగిలే ఉంటుందన్నారు. ప్రజలకు మనం ఎంత నిస్వార్థంగా పని చేశాము అనేది శాశ్వతంగా నిలిచి పోతుతందన్నారు. ప్రజా సేవా చేయాలనుకునే వారికి మంచి అవకాశాలు రావాలని కోరుకుంటున్నానని జడ్పీటీసీ పేర్కొన్నారు. పదవులు ఎవ్వరికి శాశ్వతంగా కాదు ఎవరైనా మాజీ కావల్సిందేని తెలిపారు. అధికారం ఉన్నా లేకపోయిన, నా పూర్తి సహకారం ప్రజలు ఎల్లప్పుడు ఉంటుందని జడ్పీటీసీ ఈసందర్భంగా తెలిపారు.

# ఐఐఐటి బాసరకి ఎంపికైన మిరియామి



మణికొండ, మేజర్ న్యూస్(జులై 03)ః ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు పోటీగా చదువుతున్నార ని అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు. మణికొండ మున్సిపల్‌లోని జెడ్‌పిహెచ్ ఎస్ స్కూల్‌లో చదివే విద్యార్థిని ఎమ్. మిరియామి ఐఐఐటి బాసరకి ఎంపికైంది. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్ బిఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ మిరియామి ఎంపికైన సందర్భంగా ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఎందగాలని అభినందనలు తెలిపారు.

# నేడు అప్పారెడ్డిపల్లిలో జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డికి వీడ్కోలు కార్యక్రమం

– ముఖ్య అతిథులుగా హాజరుకానున్న ఎమ్మెల్యే కసిరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డిలు



మాడ్గుల జడ్‌పిటిసిని సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు ( ఫైల్ ఫోటో)

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 03): మాడ్గుల మండల జిల్లా ప్రాదేశిక సభ్యులు, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్‌కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డికి గురువారం మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో వీడ్కోలు, ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అప్పారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పల్లేటి జంగమ్మయాదయ్య , గ్రామ మాజీ కోఆప్షన్ సభ్యులు కాస సత్యనారాయణలు తెలిపారు. ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిపి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డిలతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ ప్రముఖులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు వారు వివరించారు. అంతకుముందు అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతిలో నూతనంగా చేపట్టే కురుమసంఘం భవన నిర్మాణానికి, అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిచే శంఖుస్థాపన కార్యక్రమం ఉంటుందని మాజీ సర్పంచ్ జంగమ్మయాదయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు సత్యనారాయణలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు కాంగ్రెస్ తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సింగిల్‌విండో డైరెక్టర్లు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# మండల పరిషత్ పాలకవర్గానికి ఆత్మీయ వీడ్కోలు

★ ఎంపీటీసీల సేవలు మర్చిపోలేం ★ జీవితం అంతా ప్రజాసేవకే అంకితం



మంచాల, మేజర్ న్యూస్ (జులై 03) : ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసిన సందర్భంగా మండల పరిషత్ పాలకవర్గానికి ఆత్మీయ వీడ్కోలు సన్మానోత్సవాన్ని ఎంపీడీవో బాల శంకర్ అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ జాటోత్ నర్మద, జడ్పిటిసి మర్రి నిత్య, ఎంపిటిసిలను మండల ఎంపీడీవోతో పాటు, పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు శాలువలతో ఘనంగా సన్మానించారు. మంచాల నుండి బదిలీ అయిన ఎంపీడీవో శ్రీనివాస్‌ను పంచాయతీ కార్యదర్శులతో పాటు, ప్రజా ప్రతినిధులు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిటీసీలు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో నిధులు లేక గ్రామాలను అభివృద్ధి చేయలేకపోయామని అసంతృప్తిని వ్యక్తం చేశారు. అయినా నిత్యం ప్రజలలో ఉండే మా సొంత ఖర్చులతో గ్రామ ప్రజలకు తోడుగా ఉన్నామని చెప్పారు. ఐదు సంవత్సరాలలో పనిచేసిన రోజులను, అధికారులతో సమన్వయం చేసుకుంటూ తమ అనుభవాలను పంచుకున్నట్లు తెలిపారు. ఏదైనా ప్రజా సమస్యలపై అధికారులతో దురుసుగా మాట్లాడినప్పుడు అది ప్రజల కోసమేనని వారు గుర్తు చేశారు. పార్టీలు వేరైనా అందరం కలిసి మండల అభివృద్ధికి కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేశ్వరి, పిఎసిఎస్ చైర్మెన్ వెదిరె హన్మంత్ రెడ్డి, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, ఎంపీవో మధుసూదన చారి, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మెకానిక్స్ డే వేడుకలు

★ ఆటోమొబైల్ మరియు మెకానిక్లకు అనునిత్యం సహాయ సహకారాలు... మాజీ మంత్రి సబితా రెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 03): మెకానిక్స్ డే సందర్భంగా ఆటోమొబైల్ వారు మెకానిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సంతోష్ నగర్ వినయ్ నగర్ కమిటీ హాల్ నందు ఏర్పాటుచేసిన మెకానిక్స్ డే వేడుకల్లో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వర నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సబితా రెడ్డి మాట్లాడుతూ.... ఆటోమొబైల్ మరియు మెకానిక్లకు అనునిత్యం వారి వెన్నంటే ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తాను అని అన్నారు. వారి ఉన్నతి కోసం రంగారెడ్డి జిల్లా పరిధిలో అనువైన స్థలాన్ని వారి కోసం కేటాయిస్తానని వాగ్దానం చేశారు. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా పరిధిలోని మెకానికల్ అందరూ ఏ సమయంలో తనను సంప్రదించిన వారికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి సబితా రెడ్డిని ఆటోమొబైల్స్ యూనియన్ అసోసియేషన్ తరపున ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆటోమొబైల్స్ మెకానిక్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

● శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ



సమావేశంలో మాట్లాడుతున్న శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 03): అంగన్వాడీల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అంగన్వాడీలలో అందిస్తున్న పౌష్టిక ఆహారం, పూర్వ ప్రాథమిక పాఠశాలలో చిన్నపిల్లలకు బోధించే పాఠ్య ప్రణాళిక, ఆటపాటలపై సిడిపిఓలు, సూపర్వైజర్లతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి ప్రత్యేక కార్యదర్శి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడిలలో గతంలో మాదిరిగా కాకుండా పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా పిల్లలకు ఆటలు, పాటలతో పాటు ప్రాథమిక విద్యగా బోధనలు గావించాలన్నారు. షామ్ (అతి తీవ్ర లోప పోషణ) మామ్ (తీవ్ర లోప పోషణ) పిల్లలను గుర్తించి వారికి వారికి కావలసిన పౌష్టిక ఆహారంతో పాటు బాలామృతాన్ని పిల్లలకు కచ్చితంగా ఇచ్చే విధంగా చూడాలన్నారు. గ్రామాల వారిగా ఆశ, అంగన్వాడి, ఏఎన్ఎం లతో పాటు రాష్ట్రీయ బాల స్వాత్యా బృందాలతో కలిసి అంగవైకల్యం, బుద్ధి మాంద్యం పిల్లలను గుర్తించి 21 రకాల



సమావేశంలో పాల్గొన్న అధికారులు

వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆమె తెలిపారు. జిల్లాలో 1079 మంది అంగవైకల్యం గలవారుగా నమోదు చేసుకోవడం జరిగిందని, నెల రోజులలోపు సదరం క్యాంప్ లను నిర్వహించి గుర్తింపు కార్డులను అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగవైకల్యంతో కూడుకున్న వ్యక్తులకు ఖాళీలను గుర్తించి రిజర్వేషన్ల ప్రాతిపదికన అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆమె తెలిపారు. బుద్ధి మాంద్యం, బదిరుల సౌకర్యార్ధ నిమిత్తం మండల కేంద్రాల్లో భవిత కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్ కేంద్రంగా బుద్ధి మాంద్యం పిల్లలకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసి శిక్షణతోపాటు పునరావాసాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లి, శివ రెడ్డి పేటలోని

అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి ప్రత్యేక కార్యదర్శి ఆకస్మిక తనిఖీ గావించారు. ఈ సందర్భంగా పిల్లలకు అభ్యసిస్తున్న పాఠ్యాంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, డిఎం హెచ్ఓ పల్వాన్ కుమార్, డిసి హెచ్ఎస్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ డిడబ్ల్యుఓ వెంకటేశ్వరమ్మ లు పాల్గొన్నారు.

# బోనస్ మింగేసిన అధికారులు సస్పెండ్

● వికారాబాద్ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ అరుణ్, తాండూరు రేంజ్ ఆఫీసర్ శ్యామ్ సుందర్ రావులపై వేటు

● ఉత్తర్వులు జారీ చేసిన అటవీ శాఖ ఉన్నతాధికారులు



సస్పెండ్ అయిన ఎఫ్ఆర్ఓ అరుణ.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 03): కొన్ని ఏళ్లుగా వికారాబాద్ జిల్లాలో అటవీ శాఖ కార్యాలయాలలో పనిచేస్తూ రాజ్యమేలుతున్న కొందరు అధికారులపై ఎట్టకేలకు వేటు పడింది. వారు విధులు నిర్వహిస్తున్న రేంజ్ పరిధిలో ఎన్నో అవినీతి కార్యాకలపాలకు పాల్పడి అటవీ శాఖకే మచ్చ తెచ్చే విధంగా వ్యవహరించిన వారి ఆగడాలకు బ్రేక్ పడింది. ఎట్టకేలకు తునికాకు కూలీల బోనస్ డ బ్బులు పక్కదారి పట్టించి నొక్కేసిన వికారాబాద్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి.అరుణ, తాండూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్యామ్ సుందర్‌రావులను సస్పెండ్ చేస్తూ హెడ్ అఫ్ ఫారెస్ట్ ఫోర్స్ ఉన్నత అధికారి ఆర్.ఎమ్ దొబ్రియాల్ ఐఎఫ్ఎస్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. గత 2017 సంవత్సరంలో జిల్లా నుండి అధికమొత్తంలో తునికాకు సేకరణ జరిగింది. దీనికరణంగా అటవీశాఖకు వచ్చిన లాభాలనుండి తునికాకు రైతులకు బోనస్



సస్పెండ్ అయిన ఎఫ్ఆర్ఓ శ్యామ్ సుందర్ రావు.

ఇవ్వాలని అటవీశాఖ నిర్ణయించింది. అందుకు సంబందించిన కూలీలా బ్యాంకు వివరాలు పంపమని ఉన్నత అధికారులు కోరగా వికారాబాద్ రేంజ్ ఆఫీసర్ అరుణ తన అనుచరుల అకౌంట్ నెంబర్లు పంపి డబ్బును కాజేసే ప్రయత్నం చేశారు. అదేవిధంగా తాండూరు రేంజ్ ఆఫీసర్ శ్యామ్ సుందర్ లబ్దిదారులకు అకౌంట్ నెంబర్లు ఒక గ్రామం బదులు వేరొక గ్రామానికి చెందిన అకౌంట్ నెంబర్లు పంపించారు. వీరిద్దరు దాదాపు రూ.10 లక్షల పైనే కూలీలా బోనస్ డబ్బులు తప్పుదోవ పట్టించారు. ఈ వ్యవహారం వివిధ దినపత్రికల్లో వచ్చిన వార్త కథనాల ఆధారంగా గత జూన్ నెల 3వ తేదీన హైదరాబాద్ విజిలెన్స్ డిఎఫ్ఓ రాజశేఖర్ వికారాబాద్ జిల్లా కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పూర్తి విచారణ అనంతరం నిధుల దుర్వినియోగంలో ముఖ్యపాత్ర వహించిన వికారాబాద్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరుణ, తాండూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్యామ్ సుందర్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లాలో ఇద్దరు ఎఫ్ఆర్ఒ లను ఒకేసారి సస్పెండ్ చెయ్యడంతో చర్చానీయాంశమైంది. అదే విధంగా పదవీవిరమణ పొందిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి కిష్టయ్యపై దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని డిఎఫ్ఓను ఉత్తర్వులు పేర్కొన్నారు.

# ప్రణాళిక బద్దంగా స్థానిక సంస్థల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● జడ్పి చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జడ్పి చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 03) : ప్రణాళిక బద్దంగా మున్సిపాలిటీలు, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి కాలనీలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రత్యే నిధులు దాదాపు 2.5లక్షల వ్యయంతో అంగన వాడి కేంద్ర ప్రహారి గోడ నిర్మాణానికి మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగు సుదర్శణ్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, నర్రి ధనలక్ష్మి కాశయ్య, నల్లవెల్లి లక్ష్మి శేఖర్, గొంగళ్ళ మహేష్, ఆకిటి శైలజ బాల్‌రెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వి సుధాలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు దాసరి శంకర్, మాజీ ఎంపీటీసీ నర్రి శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు కర్రె రాజేష్, నాయకులు సామల బుచ్చిరెడ్డి, కొంతం అంజిరెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, అబ్బవతి నర్సింహా, బద్దం జగన్ మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, పోలగోని సహదేవ్ గౌడ్, మెట్టు గణేష్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, మురళి, సంతోష్ నాయక్, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిటీలకు,సర్పంచ్‌లకు విడ్కోలు



మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై03);నేటితో ఎంపిటీసలకు,సర్పంచ్‌లకు పదవి కాలం ముగియడంతో మండల కార్యాలయంలో ఎంపడీఓ రాజమల్లయ్య ఆ్వర్యంలో విడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఎంపిడిఓ రాజమల్లయ్య మాట్లాడుతూ ఎంపిపి బి.లలితరమేశ్‌లు మండల ఎంపిటీసీలు,సర్పంచ్‌ల సహాకారంతో మండలాన్ని తమ వంతుగా అభివృద్ధి పరిచిడం సంతోషకరమనీ అన్నారు. అధికారుల సహాయసాకారంతో మండలాన్ని అభివృద్ధి దశలో మార్చడానికి తమ వంతుగా కృషిచేసామనీ ఆయన తెలిపారు. ప్రజాప్రతినిధలు లేకపోవడంతో అధికారులకు మరింత భారంపెరుగుతుందనీ ఆయన తెలిపారు. ఈసమావేశంతో సూపరిండెండ్ కృష్ణారావు,ఎంపిఇఓ సుశీల్ కుమార్, మర్పల్లి కార్యదర్శీ లక్ష్మీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

## అప్పుల బాధతో చెట్టుకు ఉరి వేసుకొని రైతు ఆత్మహత్య





బైరం నర్సింలు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జులై 3): అప్పుల బాధ భరించలేక ఓ రైతు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బొంరాస్‌పేట్ మండలంలోని మెట్లకుంట గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు...గ్రామానికి చెందిన బైరం నర్సింలు (62) బుధవారం మెట్లకుంట చెరువు సమీపంలోని ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొడంగల్ ప్రభుత్వసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. ఈ సంఘటనపై మృతుడి భార్య బైరం మొగులమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బొంరాస్‌పేట్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

● ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

యాలాల మేజర్ న్యూస్ (జులై0 3): మండలంలోని బెన్నూర్ గ్రామానికి చెందిన నల్ల పోషమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. గ్రామానికి చెందిన ఈ విషయం తెలుసుకొని ఆర్బిఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మరణించిన వార్త విని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారుఅందుబాటులో లేనందున బెన్నూరు గ్రామానికి సంబందించిన తన అనుచరులతో అక్షరాలా 5 వేల రూపాయల ఆర్థిక చేయూత కుటుంబసభ్యులకు అందించారు.

## నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న తిరుపతిరెడ్డి



ఎ.తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్

కొడంగల్, మేజర్ న్యూస్ (జులై 3): కొడంగల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు గురువారం కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి శంకుస్థాపనలు చేయనున్నట్లు కాంగ్రెస్ నాయకులు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ఉదయం బొంరాస్‌పేట్‌లో కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ, జానకంపల్లిలో బ్రిడ్జి, రోడ్డు పనులు, కొడంగల్ మండలంలోని లక్ష్మీపల్లి గ్రామంలో బ్రిడ్జి, రోడ్డు పనులు, రుద్రారంలో బ్రిడ్జి, డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన, దౌల్తాబాద్ మండలంలోని నందారంలో బ్రిడ్జి, రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా మధ్యాహ్నం కొడంగల్‌లో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# రైతుల సలహాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

▶▶ జిల్లా వ్యవసాయశాఖ అధికారి గీతారెడ్డి
▶▶ రేషన్‌కార్డు ఆధారంగా రైతుభరోసా ఇవ్వాలి
▶▶ సోసైటి చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూలై 3) ః రైతు భరోసాపై రైతులు అందించిన సలహాలు, సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని జిల్లా వ్యవసాయశాఖ అధికారి గీతారెడ్డి అన్నారు. చేవెళ్ల సహకార సంఘం కార్యాలయంలో చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, ఆలూరు సహకార సంఘం కార్యాలయంలో డీసీఎంఎస్ చైర్మెన్, ఆలూర్ సోసైటి చైర్మెన్ పి.కృష్ణారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి హాజరై రైతు భరోసాపై రైతుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నారు. కొంతమంది రైతులు 10ఎకరాలలోపు సాగు చేసిన వారికి, మరికొంతమంది 5ఎకరాలలోపు సాగు చేసిన వారికి, మరికొంతమంది సాగుచేయకున్న 10ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు రైతుభరోసా ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా సబ్సిడీపై విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, డ్రిప్ పరికరాలు ఇవ్వాలని తెలియజేశారు. రైతుల అభిప్రాయం మేరకే రైతుభరోసా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.... పంటలు సాగు చేసిన రైతులకు రైతుభరోసా పథకం ఇవ్వాలని, వ్యవసాయాధికారులు పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని అన్నారు. సాగుచేసే ప్రతి రైతుకు సమయానికి రైతుభరోసా ఇవ్వాలని సూచించారు. చేవెళ్ల సోసైటి చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.... గత



ప్రభుత్వం ఇష్టానుసారంగా రైతుబంధు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాభిప్రాయం తీసుకుని రైతుభరోసా ఇచ్చేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ఆధరంగా సర్వే చేసి ఇవ్వాలని సూచించారు. సోసైటి పరిధిలోని సాగుచేసే రైతులందరికి ఇవ్వాలన్నారు. గతంలో కాంగ్రెస్ హయంలో రైతులకు సబ్సిడిపై విత్తనాలు, వ్యవసాయ పరికరాలు ఇచ్చేదని, కేసీఆర్ ప్రభుత్వం సబ్సిడి తీసి రైతులకు తీరని అన్యాయం చేసిందన్నారు. కౌలు రైతులకు భూములు లీజుకు ఇచ్చినట్లు పత్రాలు ఉండవు కాబట్టి సబ్సిడిపై విత్తనాలు, పరికరాలు ఇస్తే వారు సాగుచేసేందుకు బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈసమావేశంలో ఏడీఏ రమాదేవి, మండల వ్యవసాయాధికారి తులసి, ఎంపీటీసీలు సున్నపు వసంతం, గుండాల రాములు, సోసైటి డైరెక్టర్లు పాటి దామోదర్, పైండ్ల మధుసూదన్‌రెడ్డి, బండారి సువర్ణ, మద్దెల లక్ష్మమ్మ, అంజిరెడ్డి, నర్సింలు, రాములు, శ్యామలయ్య, సీఈవో వెంకటయ్య, రైతులు ఉన్నారు.

# విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

–ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు




చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూలై 3) ఃదేశవ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షకార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్‌కుమార్ తెలిపారు. బుధవారం అతిథి గృహంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ, ఇతర వామపక్షాల విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చిందని తెలిపారు. ఎన్‌టిఏను రద్దు చేసి నీట్ యూజిసి–నెట్, సీఎస్ఆర్‌యూజిసి కంబైన్డ్ నెట్ అవకతవకలపై సుప్రీం కోర్టు జడ్జీతో న్యాయవిచారణ జరపాలన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ పరీక్షల సమగ్రతకు కృషి చేయాలని సంస్థల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని, నీట్ కౌన్సిలింగ్‌ను వెంటనే నిలిపివేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురియింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. నూతన జాతీయ విద్యావిధానంను రద్దు చేయాలని, కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలల్లో ఫీజుల దోపిడికి నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రైవేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్న ఎంఈవో, డీఈవోలపై చట్టాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సమీర్, చందు, చారి, సందీప్, అదిత్య, నిఖిల్ తదితరులు ఉన్నారు.

# సప్తగిరి కాలనీలో గణేష్ మండపం తొలగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

★ విశ్వ హిందూ పరిషత్ సభ్యులు, బి జె పి నాయకులు

బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 03): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ సప్తగిరి కాలనీలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు గణేశ ఉత్సవ మండపం తొలగించిన సందర్భంగా అధికారులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని మీర్పేట్ పోలీస్ స్టేషన్ లో విశ్వహిందూ పరిషత్ వారు ఫిర్యాదు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ సప్తగిరి కాలనీలో దాదాపు ఏడు సంవత్సరాల నుండి గణేష్ ఉత్సాహాలు అమ్మవారి నవరాత్రులు కాలనీవాసులు ఆ మండపంలో జరుపుకునే వారు, శుక్రవారం నాడు ఈ స్థలం ప్రభుత్వ పార్కు స్థలమని కార్పొరేషన్ అధికారులు ఆ మండపాన్ని కూల్చడంతో మర్నాడు రోజున ధర్నా మొదలై సమ్మగిల్లింది. మళ్లీ మంగళవారం పలువురు బిజెపి నాయకులు కలిసి మీర్పేట్ పీ ఎస్ లో అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీఐ నాగరాజ్ కు ఫిర్యాదు చేసిన విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి రావినూతల శశిధర్, సంజయ్ శర్మ, వివేకానంద, జిల్లా అధ్యక్షులు పురుషోత్తమ రెడ్డి, బడంగ్పేట్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మీర్పేట్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, చిత్రం శీను, సప్తగిరి కాలనీవాసులు బిజెపి నాయకులు బజరంగ్ దళ్ నాయకులు న్యాయం కావాలని కోరారు. అందరి ఆధ్వర్యంలో మీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా శశిధర్



మాట్లాడుతూ..... సప్తగిరి కాలనీలో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉన్న కమిటీ హాల్లో ఏర్పాటు చేసిన కాలనీవాసుల అందరి ఆమోదం సుమారు పది లక్షల రూపాయలతో నిర్మించిన గణేష మండపం అందులో ఉన్న హిందువుల పవిత్రమైన దేవుని యొక్క చిత్రపటాలను జెసిబి తో తొలగించి హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా చేసినటువంటి బడంగ్పేట్ మున్సిపల్ అధికారులపై వెంటనే చర్యలు చేపట్టాలని లేని ఎడల విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి హిందువుల అందరం ఏకమై మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# దశలవారీగా స్మశానవాటికల అభివృద్ధి

నార్సింగి మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 03) : నార్సింగి మున్సిపాలిటీలో స్మశానవాటికలను దశాలవారిగా అభివృద్ధి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల ముదిరాజ్‌ల స్మశానవాటికలో ప్రజల సౌకర్యార్థం బోర్ పనులను మున్సిపల్ చైర్మెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా బోర్‌ను వేయిస్తున్నట్లు వివరించారు. రాబోయే రోజుల్లో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని స్మశానవాటికలను అభివృద్ధి చేయడం జరుగుతుందని వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ధ్యేయమని వివరించారు. ఈ కార్యక్రమంలో గండయ్య, నర్సింహ్మా, వీరయ్య, సత్తయ్య, లక్ష్మణ్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ వర్క్స్ అధికారుల నిర్లక్ష్యం....

జల్ పల్లి రోడ్డులో వృధాగా తాగునీరు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 02): ప్రజల గొంతు తడపాల్సిన మంచినీటిని వాటర్ వర్క్స్ అధికారుల నిర్లక్ష్యంతో రోడ్డుపై తాగునీరు వృధాగా పోయింది. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీరామ కాలనీలో ఇటీవలే నూతన పైప్ లైన్ వేశారు. మంగళవారం ఆ పైపులైన్ కోసం వాటర్ వర్క్స్ అధికారులు జెసిబి తో గుంతలు తవ్వించి లైన్ సక్రమంగా బిగించని కారణంగా తాగునీరు వృధాగా పోతుందని అక్కడి ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం మంచినీరు వృధా కాకుండా చర్యలు చేపడుతుంటే అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించి నీటిని వృధా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మంచినీరు రోడ్డుపై పారడంతో అటు ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందికరంగా మారిందన్నారు.దీంతో కాలనీలో రెండు మూడు రోజులు నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉందంటున్నారు.అసలే తాగునీటి కోసం అష్ట కష్టాలు పడుతున్న సమయంలో కొత్తగా పైప్ లైన్ వేసినందుకు ఆనందపడాలో లేక ఇలా లీకేజీల కారణంగా బాధపడాలో తెలియని పరిస్థితిలో ఉన్నామంటున్నారు శ్రీరామ కాలనీ ప్రజలు.వాటర్ వర్క్స్ అధికారులు మంచినీరు వృధా కాకుండా చర్యలు చేపట్టి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు ప్రజలు.

# ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

★ బీజేవైఎం మండల అధ్యక్షుడు బండి రాజా గౌడ్



మంచాల, మేజర్ న్యూస్ (జులై 03) : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేవైఎం మండల అద్యక్షుడు బండి రాజా గౌడ్ అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ జిల్లా ఉపాద్యక్షులు దన్నే భాషయ్య, మండల అద్యక్షులు పాండాల జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను చిన్నచూపు చూస్తుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను ఆదుకోవాలని అన్నారు. జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. మహిళలలకు అన్ని రంగాల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. గ్రూప్ వన్‌లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలన్నారు. లేని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా నాయకులు కొండల్, మండల ప్రధాన కార్యదర్శి నూకం రాజు, గడ్డం రాజేందర్ రెడ్డి, బీజేవైఎం నాయకులు వెంకటేష్, శివ గౌడ్, సందీప్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి విజయ్ ప్రసాద్, మండల అద్యక్షులు సిద్దన్నగారి వెంకట్ రెడ్డి, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ

డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 03) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరే షన్ పరిధిలో ప్రజలకు నాణ్యమైన పనులను చేసేందుకు చొరవతో పని చేస్తున్నామని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ పనులను డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి 16 వ వార్డు కార్పొరేటర్ తనయుడు షాపురం టింకురెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజల సమస్యలను, అవసరాల నేపథ్యంలో అన్ని పనులను దశలవారిగా పూర్తి చేస్తున్నామన్నారు. కార్పోరేషన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం శక్తివంచన లేకుండా పని చేస్తున్నట్లు వివరించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవ చేసే భాగ్యం రావడం అదృష్టం

● ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ● పార్టీలకు అతీతంగా సేవ చేస్తేనే నాయకునిగా గుర్తింపు ● ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలోఎంపీటీసీ సర్పంచ్లలకు ఘనంగా సన్మానం



మాజీ సర్పంచ్లకు సన్మానం చేసిన దృశ్యం సర్పంచ్లు



ఎంపిటిసిలకు సన్మానం చేసిన దృశ్యం.

యాలాల మేజర్ న్యూస్ (జులై 03)ః మండల కేంద్రంలోని ఎంపీపీ ఎంపిటిసి సర్పంచ్ల పదవి కాలం ముగియడంతో బుధవారం మండల కేంద్రంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో ఎంపీపీ ఎంపీటీసీ,సర్పంచ్లకు ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఎంపీపీ మాట్లాడుతూ... ఎంపీపీగా పదవీకి విరమణ ఉంటుంది... తప్ప,ప్రజా సేవకు విరమణ ఉండదు ప్రజలు మనకు ఐదేండ్లు ప్రజా క్షేత్రంలో ఉండి ప్రజలకు ఎన్నో సేవలందిస్తూ మధ్యలో మాయదారి మహమ్మారి కరోనా వచ్చి కరోనాను లెక్కచేయకుండా ఎంపీటీసీలు, గ్రామంలో స్థానిక సర్పంచులు కష్టపడి పని చేశారని గుర్తు చేశారు. పదవికి విరమణ ఉంటుంది తప్ప.! ప్రజాసేవకు విరమణ ఉండదని ప్రజాప్రతినిధులకు సూచించారు. ఎంపిటీసీలుగా,ఎంపీపీగా,సర్పంచ్ గా పదవుల నుంచి దిగిపోయిన ప్రజల్లో తమపై అదే గౌరవం సముచిత స్థానం ఉంటుందని తెలిపారు.పదవీ కాలం అయిపోయిన వారికి కూడా మంచి గౌరవంతో పాటు మీ గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తాండూరు ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డికి తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రాజకీయాలలో,వొడిదోడ్పులు గెలుపు ఓటములు ఉంటాయని, ఓటమి తర్వాత వచ్చేది గెలుపే గెలుపు ఎప్పుడు శాశ్వతం కాదని ఓటమి తర్వాత మళ్లీ గెలుపు వస్తుందని,వర్షకాలం వచ్చిన గ్రామపంచాయతీలలో ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవ చేసే అదృష్టం కల్పించడం గ్రామాల అభివృద్ధిలో తోడ్పాటు అందించడంలో అధికారుల సహకారం మరువలేనిది అన్నారు ఐదేండ్ల పదవి కాలం ఎంతో సంతృప్తి ఇచ్చిందని అన్నారు జీవితకాలం గుర్తుండి పోతుందన్నారు.ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేస్తేనే గ్రామాల రూపురేఖలు మారుతాయన్నారు అధికారుల సన్మానం అనంతరం ఎంపీటీసీ సర్పంచ్లకు జ్ఞాపికలను అందజేశారు,వివిధ గ్రామాలకు ప్రజా ప్రతినిధులు ఎంపీపీ, ఎంపీటీసీ,సర్పంచ్లను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుష్పలీల తహసిల్దార్ మునిరోద్దీన్,ఎంఈఓ సుధాకర్ రెడ్డి, ఎంపీఓ యాదయ్య ,మాజీ ఎంపీపీ కర్ణం పురుషోత్తం రావు,వైస్ ఎంపీపీ రమేష్,కో ఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా,మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్,యాలాల మాజీ సర్పంచ్ సిద్రాల సులోచన,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలకు వెలుగు

● గోనె హనుమంత రెడ్డి
● ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు



శామీర్పేట, మేజర్ న్యూస్ (జూలై 03) : విద్య విధానాలు బాగుంటేనే విద్యార్థుల భవిష్యత్ బాగుంటుంది, ప్రభుత్వ విద్యా విధానాలు బాగుంటేనే విద్యార్థులు భవిష్యత్తులో బాగుంటారని ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గోని హనుమంత్ రెడ్డి అన్నారు. బుధవారం మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల సందర్శించి అభివృద్ధి పనులు పరిశీలించిన గోనె హనుమంత రెడ్డి. వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం పాఠశాలల మరమ్మత్తులకు చిల్లి గవ్వ కూడా కేటాయించినటువంటి పరిస్థితుల్లో పాఠశాలల నిర్వహణ అధ్వానంగా మారిందన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులైన త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం, బిల్డింగ్ మరమ్మత్తులు వీటన్నింటికీ అమ్మ ఆదర్శ పాఠశాల భాగంగా యుద్ధ ప్రాతిపదికన నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కేశవరం ఉన్నత పాఠశాలకు రూ. 9 లక్షలు ప్రాథమిక పాఠశాలకు లక్ష యాభై వేల రూపాయలు జిల్లాకలెక్టర్ ఎస్డీఎఫ్ నిధుల నుండి మంజూరు చేయించి మరమ్మతులు జరుగుతున్నాయన్నారు. ఇట్టి మరమ్మత్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు తో పనులు పరిశీలించి తొందరగా పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారను ఆదేశించడం జరిగిందన్నారు. విద్యార్థులు కూడా బాగా చదివి భవిష్యత్తులో మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని తెలిపారు.

# ఎంపిటీసీలకు ఘనంగా వీడ్కోలు

● ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం



శామీర్పేట, మేజర్ న్యూస్ (జులై 03) : ఐదు సంవత్సరాల ఆఖరి సర్వసభ సమావేశం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి విచ్చేసి ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం నిర్వహించారు. బుధవారం శామీర్పేట మండలంలోని సర్వసభ సమావేశం ఎంపీపీ దాసరి ఏల్లుబాయిబాబు అధ్యక్షతనలో నిర్వహించారు. ముఖ్యంగా విద్యుత్ అధికారులను శామీర్పేట, తుర్కపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు తెలియపరచినప్పటికీ ఫలితం లేదని ఎలాంటి మార్పులు చేయకపోవడంతో రేపు వర్షాకాలం ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో తగు చర్యలు కచ్చితంగా తీసుకోవాల్సిందిగా వైస్ ఎంపీపీ ఎల్లు సుజాతరెడ్డి, ఎంపీటీసీలు అధికారులకు, సభకు తెలియపరిచారు. తుర్కపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అంగన్వాడికి గత ఐదు సంవత్సరాలుగా సరియైన సదుపాయాలు లేవని ఎన్నిసార్లు తెలిపినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోలేదని ఇప్పటికైనా అంగన్వాడి కేంద్రాలను పరిరక్షించుకోవాలని వెళ్ళు సుజాత రెడ్డి తెలిపారు. మసీద్పూర్ గ్రామకంఠం భూములను కాపాడాలని పలుసార్లు అధికారులకు తెలిపినప్పటి ఫలితం లేదని ఎంపీటీసీ అశోక్ రెడ్డి సభకు విన్నవించుకున్నాడు. అనంతరం ప్రజాప్రతినిధులు ఐదు సంవత్సరాల గడువు పూర్తి కావడంతో వారికి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గణ సన్మానం నిర్వహించారు. మల్లారెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాలనలో అద్భుతం ప్రజాప్రతినిధులు కలిసిమెలిసి ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి ప్రజాసేయసే దేశ అభివృద్ధి చెందుతుందని ప్రజాప్రతినిధులు ఎల్లవేళలా ప్రజల పండగ నిలబడడం గర్వకారణం అని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాల ప్రజాప్రతినిధులు పాలనలో ఇలాంటి పాలన ప్రజాప్రతినిధులతో చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో యాదగిరి రెడ్డి, జడ్పిటిసి అనితలాలయ, ఎంపీటీసీలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పైన్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్.. కింద మంచినీటి పైపు లీకేజీ..!

● ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ను తొలగించాలని స్థానికుల వేడుకలు



గండిపేట్, మేజర్న్యూస్ (జులై 03) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమగిరినగర్ కాలనీలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కింద మంచినీటి పైపులైన్ లీకేజీ నీరు ప్రవహిస్తుండటం స్థానికులను ఆందోళనకు గురి చేస్తున్నారు. ఆ నీటిపైనే భారీ ట్రాన్స్ఫార్మర్ ఉండటంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం చోటుచేసుకుంటుందోనని ప్రజల, స్థానికులు, ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. దీంతో విద్యుత్ ప్రమాదం ఎప్పుడు అయినా చోటుచేసుకోవచ్చని స్థానికులు తెలుపుతున్నారు. ఈ ట్రాన్స్ఫార్మర్ ఇరుకు రోడ్డులో ఉండటం కారణంతో ట్రాన్స్ఫార్మర్ తగులుతూ పాదాచారులు చిన్న పిల్లలు వెళ్తుంటారని స్థానికంగా ఉండే సాయిరాంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ను మరోచోటకు మార్చాలని, లేకపోతే ట్రాన్స్ఫార్మర్ చుట్టు రక్షణ కవచం ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను కోరారు. ట్రాన్స్ఫార్మర్ కింద మంచినీటి పైపులైన్ ఉండటం ద్వారా లీకేజీ అ వుతున్న పైపులైన్లను జలమండలి అధికారులు కూడా మరమ్మతులు చేయడం లేదని అన్నారు. ఈ రోడ్డు మార్గం గుండా పశువులు, చిన్న పిల్లలు నడుచుకుంటూ వెళ్తుంటారని అలా వెళ్లే క్రమంలో ఆ ట్రాన్స్ఫార్మర్ను తగిలితే విద్యుత్ తగిలే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే ఈ ట్రాన్స్ఫార్మర్ను మరోచోటకు మార్చాలని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

● జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పి నారాయణ రెడ్డి

దారూర్, మేజర్ న్యూస్ (జూలై 03)ః రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ధారూర్ పోలీస్ స్టేషన్ను ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పోలీస్ స్టేషన్కు వస్తే వారి ఫిర్యాదులను స్వీకరించాలని అన్నారు. కొత్త చట్టాలు బిఎన్ ఎస్, బీఎస్ఎలపై కానిస్టేబుల్లకు ట్రైనింగ్ పూర్తి కావడం జరిగిందని అన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చిన వారితో ఓపికగా వారి సమస్యలను వినాలన్నారు. రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు సూచించాలన్నారు. ఏ కేసు వస్తే ఏ సెక్షన్ పెట్టాలనే వాటి పై ట్రైనింగ్ కల్పించడం జరుగుతుందన్నారు. వీరితో పాటు వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ,ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జడ్పిటిసి అనితలాలయ్యకు ఘన సన్మానం



శామీర్పేట, మేజర్ న్యూస్ (జులై 03) : ఐదు సంవత్సరాల పోరాటంలో అధికారులు, మంత్రులు, ప్రజలు మెచ్చే విధంగా పాలన జరిపినందుకు ఘనంగా జడ్పిటిసి అనిత లాలయ్యకు సన్మానం చేశారు. బుధవారం శామీర్పేట మండల కేంద్రంలో ఐదు సంవత్సరాల ఆఖరి సర్వసభ సమావేశం నిర్వ హించారు. ఈ సమావే శానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా సన్మానం నిర్వహించారు. జడ్పిటిసి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల సేవలో ప్రజలకు ఎంతో దగ్గరగా కావడం నా అదృష్టంగా భావిస్తున్నారన్నారు. ఐదు సంవత్సరాల సేవలో ప్రజాభివృద్ధి ద్యేయంగా పనిచేశానన్నారు. ప్రజలకు అందు బాటులో ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తూ ప్రజాసే వలో ఉన్నానని తెలిపారు. ప్రజలకు, అధికారులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గడిచిన ఐదేళ్లలో మండలంలోని అన్ని గ్రామాలను ఎంతో అభివృద్ధి చేసుకున్నాం : ఎమ్మెల్యే మల్లారెడ్డి

- దేవాలయాలు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, క్రీడా మైదానాలు, వైకుంఠ ధామాలు లేని గ్రామాలు లేవు : మల్లారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్, మేజర్ న్యూస్ (జులై 3) : మండల పరిషత్ చివరి సమావేశం మేడ్చల్ మండల ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ కార్మికశాఖ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లు బంగారం లాంటి సమయమని గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో మేడ్చల్ మండలంలోని అన్ని గ్రామాలను ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ జరగని అభివృద్ధి మేడ్చల్ మండలంలోని అన్ని గ్రామాలలో



మాట్లాడుతున్న ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి

జరిగిందన్నారు. మేడ్చల్ మండలంలోని అన్ని గ్రామాలలో దేవాలయాలు, సిమెంట్ రోడ్డు, డ్రైనేజీలు, క్రీడా మైదానాలు, వైకుంఠ ధామాలు ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. అభివృద్ధి విషయంలో అన్ని పార్టీల నాయకులతో కలిసి కలిసికట్టుగా నా హయాంలో అభివృద్ధి చేసుకున్నందుకు ఆనందంగా ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి తెలిపారు. అనంతరం ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని ఈ అభివృద్ధిలో తాను భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అమ్మగారి శైలజవిజయనంద రెడ్డి, మేడ్చల్ పీఏసీఎస్ చైర్మన్ రణదీప్ రెడ్డి, డబిల్ పూర్ పీఏసీఎస్ సురేష్ రెడ్డి, ఎంపీడీవో వసంతలక్ష్మి, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు ప్రజాక్షేత్రంలో ఉండాలి

- ప్రజా ప్రతినిధుల వీడ్కోలు సమావేశంలో పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి



.పదవీ వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జూలై03): ప్రజా ప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో వండుకుంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి తెలిపారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీలు, జడ్పిటిసిల పదవీ వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పదవి విరమణ చేసిన తర్వాత ప్రజల మధ్యన ఉండని వ్యక్తులకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియవని ప్రజాక్షేత్రంలో ఉండే ప్రజా సమస్యలపై పోరాటం చేసిన వారికి ప్రజలు పట్టం కడతారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి,ఎంపీపీ సత్య హరిచంద్రనాయక్,జెడ్పిటిరాందాస్ నాయక్, సొసైటీచైర్మన్ కనకం మొగులయ్య,ఎమ్మార్వో మురళీధర్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, మండల విద్యాధికారి అభిబ్ హమ్మద్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ టు అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు అంజిలయ్య,గోపాల్,మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# విరమణ పదవులకే సేవకు కాదు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జులై 03)ః మండలం లోని ఎంపిడివో కార్యాలయం లో ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు.అనంతరం ఎంపీటీసీ పదవీకాలం ముగిస్తుండడంతో ఎంపిపి జడ్పీటీసీ ఎంపీటీసీలకు ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ ప్రజాసేవలో ఉండే ప్రజాప్రతినిధులకు రాజకీయ నాయకులకు పదవి విరమణ అనేది తాత్కాలిక విరామం మాత్రమే అని ప్రజాసేవ నిరంతర ప్రక్రియ అన్నారు. మండలంలోని గ్రామాల అభివృద్ధిలో ఎంపీపీ పాత్ర ఎంతో కీలకమైంది అన్నారు. ఈ సందర్భంగా పటేల్ ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతు ఐదేళ్లు సహకరించిన ఎంపీటీసీలకు సర్పంచులకు ప్రజా ప్రతినిధులకు ప్రజలకు అధికారులకు రుణపడి ఉంటానని అన్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఎంపీ ఓ రవీందర్ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి జడ్పిటిసి కోట్ల మైపాల్ కోఆప్షన్ జాకిర్ అలీ కాంగ్రెస్ నాయకులు ప్రమోద్ రావు మాజీ జడ్పిటిసి పకీరప్ప మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి మాజీ రైతు సమన్వయ జిల్లా మెంబర్ మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు పంచాయత్ కార్యదర్శులు మాజీ సర్పంచులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యా సంస్థల బంద్‌ని విజయవంతం చేయ్యాలి ప్రణయ్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 03) : నేడు జూలై 04న ఎస్ఎఫ్ఐ,ఎన్‌యుఐ,ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో చేపట్టిన దేశ వ్యాప్త బంద్‌ని విజయవంతం చేయ్యాలని ఆయా విధ్యార్థి సంఘాల నాయకులు ప్రణయ్, శంకర్, క్రాంతి, శివ, వర్ధన్, మణికంఠ, అభిలాస్ తదితరులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు... దేశంలో మోడీ విధ్యా రంగాన్ని బ్రష్టు పట్టించారు. నీట్ పేపరు లీకుతో అంతర్జాతీయ స్థాయిలో భారత్ పరువు తీశారన్నారు. నీట్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలి, నీట్‌తోపాటు నెట్ సిఐఎస్సీర్ పరీక్షలు రద్దు చేశారంటేనే విధ్యా విధానం పట్ల చిత్తశుద్ధి అర్ధమౌతుందన్నారు. నూతన విధ్యావిదానం పేరుతో కార్పోరేటు శక్తులకు అమ్ముకున్నారన్నారు. తెలంగాణలో నీట్ బాదితుల గందరగోళంలో పడ్డారు. రాష్ట్రంలో ప్రైవేటు, కార్పోరేటు ఫీజుల దందాను అరికట్టాలని డిమాండ్ చేశారు. అందుకు నేడు విధ్యార్థి సంఘాల దేశవ్యాప్త బంద్‌ని విజయవంతం చేయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తదితర విధ్యార్థి సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

- చేవెళ్ల ఎం పీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జులై 03): హైదరాబాద్ నగరంలో జరిగే బోనాల ఉత్సవాలకు సంబంధించి లాల్ దర్వాజా మహంకాళి బోనాల ఉత్సవాల సందర్భంగా కమిటీ బృందం కొలన్ శంకర్ రెడ్డి నేతృత్వంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల పార్లమెంటు సభ్యుల చేతుల మీదగా బోనాల ఉత్సవాల బ్రోచర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... బోనాలు తెలంగాణ సాంస్కృతికి చిన్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో బోనాల ఉత్సవ కమిటీ ప్రతినిధులు విజయకుమార్, వెంకటేష్, శ్రీనివాస్ గుప్తా, వినోద్ కుమార్, రామ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుల్కచర్ల కేజీబీవీలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న విద్యార్థిని.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 03)ఃవికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిని నీళ్లలో బ్లీచింగ్ పౌడర్ కలుపుకొని ఆత్మహత్య యత్నం చేసింది. గమనించిన విద్యార్థులు వార్డెన్ కు సమాచారం అందించగా వెంటనే ప్రభుత్వ పరిగి ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని మిషన్ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి నిలకడగనే ఉన్నట్లు తెలిపారు. హాస్టల్లో ఉండడం ఇష్టం లేక విద్యార్థిని తండ్రితో చెప్పగా అక్కడే ఉండమని తండ్రి మందలించడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు తెలిపారు.

## నాగప్పను పరామర్శించిన నాయకులు



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జులై 03)ః మండల పరిధిలోని గౌతపూర్ గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షు లు జెన్నె నాగప్పను వివిధ పార్టీల నాయకులు పరామా ర్శించారు. గత కొన్ని రోజుల క్రితం నాగప్పకు గుండె సంబంధించిన శాస్త్ర చికిత్స చేశారు. విషయం తెలుసు కున్న బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచు రాజప్పగౌడ్, మాజీ ఎంపీటీసీ గౌడి వెంకటేశం, నాయకులు శ్యాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు బుధ వారం గౌతపూర్కు వేళ్లి నాగప్పను పరామార్శించారు. అధైర్య పడోద్దని.. ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన పాపం బిఆర్ఎస్ ప్రభుత్వానిదే

★ఎంపిటిసిలకు నిధులు, విధులు కేటాయించకుండ వేదనకు గురిచేసిన బిఆర్ఎస్

★కాంగ్రెస్ ప్రజాపాలనలో స్థానిక సంస్థల బలోపేతానికి శాయశక్తులా కృషి

★నందిగామ ఎంపిటిసిల వీడ్కోలు కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి





నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 03): మండల ప్రాదేశిక సభ్యులకు ఎలాంటి నిధులు, విధులు కేటాయించకుండ స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన పాపం బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు ఆరోపించారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల హాయంలో మండల ప్రాదేశిక స్థానాలకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధిలో ఎంపిటిసిలను భాగస్వాములను గావించే సంప్రదాయం ఉండగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం గడిచిన పదేండ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు కేటాయించకపోవడంతో ఎంపిపిలు, ఎంపిటిసిలు ఉత్సవ విగ్రహాలుగా అచేతన స్థితిలో ఉండిపోయారని వారు విమర్శించారు. నందిగామ మండల పరిషత్ అధ్యక్షురాలు, వైస్ ఎంపిపి, వివిధ గ్రామాల ఎంపిటిసిల పదవీకాలం ఈనెల 4తో ముగుస్తున్న తరుణంలో బుధవారం వారికి వీడ్కోలు, సత్కార కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపిపి, వైస్ ఎంపిపి , ఎంపిటిసిలను మండల అధికారులు , వివిధ పార్టీల నాయకులతో కలిసి వారు పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని బ్రతికించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. బిఆర్ఎస్ నియంత పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసి, గ్రామాల అభివృద్ధి,ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసారని మండిపడ్డారు. పదవి విరమణ అనేది రాజకీయాలకు ఉండదని, పదవీకాలం పూర్తిచేసుకున్నవారందరు నూతనత్తేజంతో తిరిగి ప్రజాసేవకు పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా పదవికాలం పూర్తిచేసుకుంటున్న ఎంపిపి ప్రియాంక శివశంకర్‌గౌడ్, వైస్ ఎంపిపి మంజుల, ఎంపిటిసిలు చంద్రపాల్‌రెడ్డి, కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్‌గౌడ్, రమావత్ రాజునాయక్, కాట్న లత, కాట్న మాధవి, ఎంపిడిఓ సునీత, ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం. శివశంకర్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింహులు, నాయకులు జిల్లెల రాంరెడ్డి, దేపల్లె శంకరగౌడ్, పాండురంగారెడ్డి, జటావత్ రాజు నాయక్, పసుల బుచ్చయ్య, తులసి రానీ చౌహాన్, గుండాల వేణు, మంకాల శ్రీశైలం , చిందం నర్సింహులు, పాత్లావత్ శ్రీను నాయక్, గబ్రు చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాలు నియంత పరిపాలన చేసిన కెసిఆర్

▶▶ మళ్లీ అధికారానికి వచ్చే ప్రసక్తే లేదు ▶▶ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఎక్కడ నెగ్గాలో... ఎక్కడ తగ్గాలో... ఎక్కడ ఒదిగి ఉండాలో తెలిసిన నాయకుడు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, పీసీసీ ప్రధాన కార్యదర్శి కైలాష్ నేత, స్పోక్స్ పర్సన్ శ్రీకాంత్ యాదవ్, సెక్రటరీ అల్లం భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ కెసిఆర్ ఫార్మ్ హౌస్ లో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుందని, 15 ఏళ్ళు అధికారంలో ఉంటుందని, కాంగ్రెస్ ఆరు నెలల పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారు అని మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మళ్ళీ 15 ఏండ్లు అధికారం మాదే అని కేసీఆర్ పగటి కలలు కంటున్నాడని, 15 ఏండ్లు కాదు దేవుడు దిగి వచ్చిన మళ్ళీ కేసీఆర్ అధికారం లోకి రాదని అన్నారు. ఏమి చూసి మళ్ళీ మీకు అధికారం ఇవ్వాలి, నాలుగు కోట్ల మంది ప్రజలు ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టారని మీకు అధికారం ఇవ్వాలా, ఏడు లక్షల కోట్లు అప్పులు చేశారని మీకు అధికారం ఇవ్వాలా లేక ఫోన్ ట్యాపింగ్ చేశారని మీకు అధికారం ఇవ్వాలా అని కేసీఆర్ ని ప్రశ్నించారు. పామ్ హౌస్ లో పడుకోని మాట్లాడితే సరిపోదని, కేసీఆర్ తమ ఎమ్మెల్యేలను చేజారి పోకుండా ఉండటానికి ఎత్తు గడ వేస్తున్నాడని అన్నారు. అన్ని వ్యవస్థలను బ్రష్టు పట్టించింది, రాష్ట్రాన్ని డ్రగ్స్ రాష్ట్రంగా మార్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని విమర్శించారు. వారంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎవ్వరు మిగలరు అందరూ కాంగ్రెస్ లోకి వస్తారని, తెలంగాణ లో బీఆర్ ఎస్ పార్టీ ది ముగిసిన అధ్యాయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం దిశగా ముందుకు వెళుతున్నారని, ఆరు నెలల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిదేనని అన్నారు.

# శాస్త్ర, సాంకేతికతను అందిపుచ్చుకోవాలంటే సైన్స్ పుస్తకాలు చదవాలి





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో " వర్క్ షాప్ ఎక్స్పో-2024 " బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ ప్రొ. ఎం. కుమార్, కాలేజ్ ఆఫ్ సైన్స్ ఉస్మానియా యూనివర్సిటీ డీన్ ప్రొ. డి కరుణాసాగర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులు వివిధ రకాలైన ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలలో రోబోటిక్ టెక్నాలజీ, సెక్యూరిటీ డిటెక్టర్స్, రీఛార్జిబుల్ మిషన్స్, స్మార్ట్ డస్ట్ బీన్స్, సైబర్ సెక్యూరిటీ మొదలగు నమూనాలు అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఎం . కుమార్ గారు మాట్లాడుతూ... విద్యార్థులు శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను సాధించాలని, అనేక రకాలైన వస్తు సేవలను ఉత్పత్తి చేయాలని అన్నారు. ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్ తదితర రంగాలు ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉన్నాయని తెలియజేశారు. విద్యార్థులు ఆసక్తి కలిగి అనేక రకాలైన సైన్స్ పుస్తకాలను చదవాలని మరియు రీసెర్చ్ ఆర్టికల్స్ను అధ్యయనం చేయాలని కోరారు. విద్యార్థులు తాము నేర్చుకున్న జ్ఞానం సమాజానికి ఉపయోగపడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ వర్క్ షాప్ ఎక్స్పో కు మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కు చెందిన డాక్టర్ కె రాజేష్ కన్వీనర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కే కృష్ణారావు , మేనేజ్మెంట్ మెంబర్స్ ప్రదీప్ రెడ్డ, రాకేష్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ ప్రొ. ఏ వినయ్ బాబు, , ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యప్రసాద్ లంక , డైరెక్టర్స్ డాక్టర్ వి అనురాధ, డాక్టర్ ఏ కనకదుర్గ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్, పెద్ద సంఖ్యలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన ఆరు పథకాలు వెంటనే అమలు చేయాలి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైంది.బుధవారం బిజెపి మహిళా మోర్చా భాగ్యనగర్ జిల్లా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో సైదాబాద్ మండల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐఎస్ సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికీ ఎనిమిది నెలలు పూర్తయింది. కానీ ఇప్పటివరకు మహిళలకు ఇచ్చిన ఆరు పథకాలను హామీలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని మహిళలను ఎన్నో హామీలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ గద్దె ఎక్కగానే మహిళలను గాలికి వదిలేసారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సైదాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలి



▶▶ సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తాం

▶▶ వామపక్ష యువజన,విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సంయుక్త డిమాండ్

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుద్ధ ప్రాతిపదికన స్పందించి, పరిష్కరించాలని, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని వామపక్ష యువజన, విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ప్రకటించింది.బుధవారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విద్యార్థి, యువజన సంఘాల నేతలు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇబ్బందులు రాకుండా, ఉద్యోగాలను భర్తీ చేస్తామని స్పష్టంగా హామీ ఇచ్చారు. నేడు రాష్ట్రంలో నిరుద్యోగులు అనేక రకాలుగా సమస్యలతో సతమత మవుతునారని ఆవేదన వ్యక్తంచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను అనుసరిస్తే అదే పరిస్థితి నేడు కాంగ్రెస్ కు కూడా వస్తుందని వారు హెచ్చరించారు. నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడాలని, వారి సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా మీడియా సాక్షిగా పరిష్కరించే హామీని ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ క్రింది డిమాండ్ల సాధనకు ఐక్యకార్యాచరణ సమితి పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.డీఎస్సీ పరీక్షా గడువును కనీసం 45 రోజులు వాయిదా వేయాలి,టెట్‌ను నార్మలైజేషన్ చేయాలి, తక్షణమే నిర్దిష్టమైన జాబ్ క్యాలెండర్ ను ప్రకటించాలి,గురుకుల అభ్యర్థులకు సత్వరమే న్యాయం చేయాలి,గ్రూప్1 పోస్టుల 1: 50 పై ప్రభుత్వం పునాలోచించాలి, గ్రూప్స్ పోటీ పరీక్షల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇస్తూ నిరుగ్యోగలకు న్యాయం చేయాలి,ఖాళీలపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని, ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నేతలు కల్లూరు ధర్మేంద్ర (ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), కోటా రమేష్, ఆనగంటి వెంకటేష్ (డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి), కె.ఎస్. ప్రదీప్ (పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు) మమత (ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి), గ్యారా నరేష్ (ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి), పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్,(పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి) పి. మహేష్ (పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు)పి.డి.ఎస్.యు యూనివర్సిటీల జాతీయ కో ఆర్డినేటర్ ఎస్. నాగేశ్వర రావు, పి.డి.ఎస్.యు రాష్ట్రనాయకులు శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రమేష్, ఏ.ఐ.వై ఎఫ్ నాయకులు అనిల్,వంశీ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. అమర్ నాథ్ లోని స్ఫటిక శివలింగాన్ని హైదరాబాద్ వాసులు మంగళవారం దర్శనం చేసుకున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాలు చర్లపల్లి,కమలానగర్,జమ్మిగడ్డ, హెచ్ బి కాలనీ, ఘట్కేసర్,ఉప్పుగూడలకు చెందిన సుదర్శన్,రుద్రగోని వెంకటేష్ గౌడ్,ఎస్ ఎం ఆర్ రాజేష్,నర్సింహ,గణేష్,కిరణ్ గౌడ్, లంబ శ్రీనివాస్,విజయ్ రామ్,చంద్రశేఖర్, భాస్కర్ లు దర్శనం చేసుకున్నారు అమర్ నాథ్ లో మంచు లింగాన్ని ఆరవసారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

## సాగు చేసే భూమికే రైతు బంధు అందించాలి : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి







తలకొండపల్లి మేజర్‌న్యూస్ (జులై 03) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజల కోసమే ప్రభుత్వం పని చేస్తుందని, రైతు బంధు పంపిణీలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను గుర్తించడానికే రైతు భరోసా ప్రత్యేక ప్రజా అభిప్రాయ సేకరణ ఏర్పాటు చేయడం జరిగిందని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెంకటాపూర్ గేట్ సమీపంలో గల వెంకటేశ్వర గార్డెన్ అండ్ ఫంక్షన్ హాల్లో బుధవారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గట్ల కేశవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రైతు భరోసా ప్రజా అభిప్రాయ సేకరణలో పలువురు రైతులు మాట్లాడుతూ రైతే రాజు అనే నినాదంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో సన్న చిన్న కారు రైతులందరికీ ప్రభుత్వం అందించి పథకాలు అమలయేలా చూడాలన్నారు. ఒక ఎకరా నుండి 15 ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని తెలిపారు. గ్రామాలలోని వ్యవసాయేతర భూములు గుట్టలు, రోడ్లు, మైనింగ్లు, వెంచర్లకు, రైతుబంధును నిలిపివేయాలని, అదేవిధంగా గ్రామాలలోని గ్రామ కంఠం భూమిపై పట్టా పాసుబుక్కులు పొందిన వాటిని ప్రభుత్వం రద్దు చేయాలని ప్రత్యేక అధికారులకు తెలియజేశారు. వ్యవసాయ పనిముట్లు డ్రిప్ పైపులు, స్ప్రింకులర్లు సబ్సిడీపై రైతులకు అందించాలని, ఒక గుంట భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు బీమా వర్తించేలా చూడాలని కోరారు. అతివృష్టి అనావృష్టి వల్ల పంటలు కోల్పోయిన ప్రతి రైతుకు పంటల బీమా వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా పిఏసిఎస్ చైర్మన్ గట్లకేశవరెడ్డి మాట్లాడుతూ 15 ఎకరాల వరకు పంటలు పండించే ప్రతి రైతుకు రైతుబంధు, రైతు బీమా, పంట పరిహారాలను చెల్లించేలా ప్రభుత్వం చూడాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పంటలు సాగు చేసే ప్రతి ఎకరాకు రైతుబంధు అందించాలని, వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఎకరాలకు సంబంధం లేకుండా ఎవరైతే రైతులు వ్యవసాయ పంటలు పండిస్తారో ఆ భూమి వరకు మాత్రమే రైతు భరోసా అందించాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన విధంగానే వ్యవసాయానికి సంబంధించిన పరికరాలను రైతులకు సబ్సిడీపై అందించాలని, ప్రతి రైతుకు రైతు బీమా, రైతు భరోసా అందించాలని ఒక రైతుగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. రైతు బాంధవుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం జులై చివరి వరకు రెండు లక్షల రుణమాఫీ జరిగి తీరుతుందని, రైతు బీమా పథకాన్ని కొనసాగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారులు కేఎల్‌ఎం చారి, శారద, పిఏసిఎస్ సిఓ ప్రతాపరెడ్డి, మండల వ్యవసాయ అధికారి రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, డిసిసి జిల్లా నాయకులు అంజయ్య గుప్తా, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, అమంగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్లు నయీముద్దీన్, దేవుల నాయక్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్,యాదయ్య గౌడ్, సునంద అంజయ్య గుప్తా, ఎంపీటీసీలు సుధాకర్ రెడ్డి, జోగు రమేష్, అంబాజీ, మాజీ ఎంపిటిసి చంద్రధాన రాములు, రవి, వెంకటాపూర్ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోళ్ల యాదగిరి ముదిరాజ్, రవీందర్ యాదవ్, అజీమ్, తిరుపతి రెడ్డి, మైసయ్య, జగ్గారెడ్డి, కుమ్మరి శంకర్, శ్రీనివాస్, రమేష్, పవన్ వాల్మీకి, బాల్ రెడ్డి, విఠలయ్య గౌడ్, వివిధ గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బందుపై నేడు సమీక్ష సమావేశం

కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 03) : రైతుబందుపై నేడు రైతుల సమీక్ష సమావేశ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పిఏసిఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో బుదవారం తెలిపారు. పిఏసిఎస్ చైర్మన్ ఆద్వర్యంలో కొందుర్గు సింగిల్ విండో కార్యలయంలో నేడు ఉదయం పది గంటలకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమానికి జిల్లా ఉన్నత అధికారులు హజరు అవుతున్నట్లు వివరించారు.

# విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## ★విద్యుత్ శాఖ అధికారులను కలిసిన రామిడి రామ్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 03): విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తుర్కయంజాల ఏ డి ఈ నీ కలిసి బడంగ్పేట్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి వినతి పత్రాన్ని సమర్పించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు విద్యుత్ సమస్యలపై తుర్కయంజాల్ ఏ డి ఈ ని ఆయన కార్యాలయంలో కలిసి తక్కువ వోల్టేజి కారణంగా ట్రాన్స్ఫార్మర్ డిప్ అవుతున్నాయని, కొత్త ట్రాన్స్ఫార్మర్ ఆమోదం లేన్ మధ్యలో ఉన్న ప్రస్తుత ట్రాన్స్ఫర్ట్ లేదా కొత్తది అమర్తడం చేయాలని కోరారు. ఈ సమస్యలపై వీలైనంత త్వరలో స్పందించాలని ఏ డి ఈ ని కోరారు. ఈ కార్యాలయంలో రామ్ రెడ్డి తో పాటు కాలనీ సంఘం సభ్యులు అనిల్ రెడ్డి, సురేష్, సి హెచ్ సురేష్, ఎం శేఖర్, ఈత రాజు, కే. యాదయ్య, కృష్ణారెడ్డి, విద్యుత్తుకు సంబంధించిన పలువురు అధికారులు ఉన్నారు.

# బాసర త్రిబుల్ ఐటిలో సీటు సాధించిన ఇర్వీన్ తాజా మాజీ సర్పంచ్ తనయుడు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 03): మాడ్గుల మండలం ఇర్విన్ తాజా మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్ చిన్న కుమారుడు రాజమోని చరణ్‌తేజ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత యేడాది పదవతరగతి పూర్తిచేసి 9.8 జిపిఎతో మండల టాపర్‌గా నిలిచాడు. చరణ్‌తేజ ఉన్నత విద్యాభ్యాసం కొరకు మీసేవా ద్వారా బాసర త్రిబుల్ ఐటికి దరకాస్తు చేసుకోగా ఓపెన్ కేటగిరిలో మెరిట్ ప్రాతిపధికన సీటును దక్కించుకున్నట్లు మాజీ సర్పంచ్ పుష్పలతజంగయ్యయాదవ్ తెలిపారు. ఈ మేరకు బాసర త్రిబుల్ ఐటిలో సీటు సాధించిన చరణ్‌తేజను బుధవారం మాజీ సర్పంచ్ దంపతులైన రాజమోని పుష్పలత జంగయ్యయాదవ్‌లతో పాటు తాజా మాజీ వార్డుసభ్యులు కొప్పుల శివరాజ్‌గౌడ్, ఈసం తుప్పలయ్యగౌడ్‌లతో పాటు బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పుష్పలత జంగయ్యయాదవ్ మాట్లాడుతూ తమ కుమారుడు బాసర త్రిబుల్ ఐటిలో సీటు దక్కించుకోవడం ఆనందంగా వుందని, చరణ్‌తేజ ఉన్నతికి కారణమైన ఇర్విన్ జడ్‌పిహెచ్ఎస్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

# ఉద్యమ స్పూర్తితో మొక్కలు నాటాలి

## టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 03) : ఉద్యమ స్పూర్తితో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని టిఎస్ ఎస్ఓ రాష్ట్ర అధ్యాక్షులు లక్ష్మి నివాస్ అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కె.వి రంగారెడ్డితో కలిసి టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మినివాస్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మినివాస్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలు, యువత, సామాజిక స్పృహను అలవార్చుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. చెట్లు లేకపోతే వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని, కాలుష్యంతో మానవ జీవన ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారుతాయన్నారు. కాలుష్యాన్ని తరిమికొట్టాలంటే ప్రతి ఇంటి ఆవరణలో, వ్యవసాయ పొలాలలో ప్రతి ఒక్కరు విధగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్, టిఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకులు కర్రే సుదర్శన్, మిసాల మధు, మిసాల మహేష్, సురేష్, వెంకటేష్ , నరేష్ చారి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

## -ముడిమ్యాల సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూలై 3) ःప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి సౌజన్యంతో ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బిపి. షుగర్ తదితర రోగాలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లితే వేల రూపాయాలు ఖర్చువుతాయని, గ్రామాల్లోకి నిర్వహించే ఉచిత వైద్య శిబిరాల్లో వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించి ప్రతి ఆరు నెలలకోసారి తమ ఆరోగ్య స్థితిగతులపై పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల ఓబిసిసెల్ అధ్యక్షుడు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పడాల ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి రియాజుద్దిన్, నాయకులు పడాల రాములు, మాధవరెడ్డి, వాజిద్, ఖాజామొయినోద్దిన్, సాయినాథ్, రాజ్‌కుమార్, జి.నర్సింలు, లక్ష్మయ్య, రాంచెంద్రయ్య, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# గృహిణి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 03):గృహిణి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్,పహాడీ షరీఫ్, నాధి హోటల్ దగ్గర నివాసముండే షేక్ ఫహీమ్ ఏడు నెలల క్రితం మహారాష్ట్ర కు చెందిన 21 సంవత్సరాల ఆల్ఫియా షేక్ తో వివాహం చేసుకున్నాడు. గత రెండు రోజులుగా వీరి వైవాహిక జీవితంలో సమస్యలు తలెత్తాయి. షేక్ ఫహీమ్ రోజు ఉదయం 3 గంటలకు డ్యూటీ కి వెళ్లి మధ్యాహ్నం 3 గంటలకు ఇంటికి తిరిగి వస్తాడు. ఎప్పటిలాగే ఈ నెల 2న ఉదయం 3 గంటలకు డ్రైవింగ్ కోసం డ్యూటీ కి వెళ్లిన అతను ఇంటికి తిరిగి వచ్చి చూడగా తన భార్య ఇంట్లో కనిపించలేదు. అదేరోజు 1:47 గంటలకు తన భార్య ఇంట్లో ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుండి వెళ్లినట్టు సీసీ కెమెరాలు ద్వారా తెలుసుకున్నాడు. ఆమె గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని షేక్ ఫహీమ్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.